# కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కారి పర్యటన మరియు IRC ప్లీనరి ప్రసంగం

# వివరాలు

* * *

77వ IRC వార్షిక సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కారి ది. 17-12-2016 నాడు నగరంలోని హైటెక్స్ ప్రాంగణంలో IRC ప్లీనరీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రహదారులు భవనముల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ బి.బి. పాటిల్, శ్రీ కే. ప్రభాకర రెడ్డి, IRC చైర్మన్ - శ్రీ పోర్వాల్ గారు, IRC సెక్రెటరీ జనరల్ - శ్రీ నహర్ గారు, ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీ సునీల్ శర్మ గారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ లు బిక్షపతి, రవీందర్ రావు, గణపతి రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు మహేందర్, చంద్ర శేఖర రెడ్డి మరియు ఇతర అధికార గణం పాల్గొన్నారు.

ఈ సమావేశంలో 77వ IRC వార్షిక సమావేశాల సందర్భంగా అప్పటివరకు జరిగిన చర్చల సారాంశాన్ని IRC చైర్మన్ - శ్రీ పోర్వాల్ గారు మరియు IRC సెక్రెటరీ జనరల్ - శ్రీ నహర్ గారు వివరించారు.

రాష్ట్రానికి నూతనంగా జాతీయ రహదారులు మరియు నిధుల అనుమతుల విషయంలో రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల గారు కేంద్ర మంత్రి గడ్కారి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ప్లీనరీ ని ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్రమంత్రి గడ్కారి రాష్ట్రానికి కోరిన అనుమతులు వందశాతం మంజూరు చేసినట్లు తెలిపారు.

IRC వార్షిక సమావేశాల సందర్భంగా రాష్ట్రం చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, నూతన రాష్ట్రమైనా తెలంగాణా ప్రభుత్వం చాలా పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, వేదిక, ప్రాంగణం కూడా చాలా బాగున్నాయని శ్రీ గడ్కారి పొగిడారు. సభ్యులు కూడా ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ గడ్కారి కొన్ని విలువైన సూచనలు, వ్యాఖ్యలు చేసారు. ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నాయి.

- దేశ ఆర్థిక ప్రగతికి రహదారుల అభివృధి చాల కీలకం అన్నారు.
- దేశం మొత్తం మీద 96,000 కి.మీ.లు ఉన్న జాతీయ రహదారులను 2,00,000 ల కి.మీలకు పెంచుతున్నట్లు తెలిపారు.
- రహదారుల నిర్మాణంలో పచ్చదనం సుందరీకరణ పొందుపరచేలా ఒప్పందాలను రచించాలని, దీనికి కాంట్రాక్టర్లు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ పనులకు అంచనావిలువలో 1% కేటాయించాలని కూడా కోరారు.
- డి.పి.ఆర్. (వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్టులు) తయారు చేసే సంస్థలు తమ నివేదికలను ఖచ్చితమైన అంచనాలతో చేయాలనీ, ఆయా నివేదికలు సత్వరం తాయారు చేసి డిపార్టుమెంటులకు అందించాలని సూచించారు.
- రోడ్ల నిర్మాణంలో వ్యర్ధ పదార్ధాల, ప్లాస్టిక్ వ్యర్ధాల, మైనింగ్ వ్యర్ధాల మరియు కర్బన వ్యర్ధాల వినియోగం ఉండేలా చూడాలని ఇందుకు అవసరమైతే IIT వంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల సహకారం తీసుకోవాలని అన్నారు.
- రహదారుల రూపకల్పనలో హరిత రహదారులకు ప్రాముఖ్యం ఉండేలా చూడాలని, పచ్చదనం సుందరీకరణలతో అందమైన రహదారులను తయారు చెయ్యాలని అన్నారు.
- రహదారుల నిర్మాణ ఖర్చు పరిమితంగా అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు ఉన్నతంగా ఉండేలా చూడాలని కోరారు.
- అన్ని రవాణా విధానాలలో జలమార్గాల ద్వారా జరిగే రవాణా చాల తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, ఒక కి.మీ దూరానికి షుమారు రూ. 0.20 ఖర్చుతో ప్రయాణం చేయవచ్చని తెలిపారు.

- అదేవిధంగా వంతెనల నిర్మాణంలో చెక్-డాం లను అనుసంధానించి నిర్మిస్తే కేంద్రం అట్టి వంతెనల నిర్మాణ ఖర్చు భరిస్తుందని, ఈ చెక్-డాం వంతెనలు జలసంరక్షణకు ఏంతో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు.
- మానవ వనరుల అభివృధి, నైపుణ్య అభివృధి, నూతన టెక్నాలజీ వాడకం, స్థానిక వనరులు, స్థానిక మానవ వనరులను ఎక్కువగా వినియోగించేలా చూడాలన్నారు.
- అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరికాల్సి, వ్యక్తిగత ప్రదర్శన అత్యున్నతంగా ఉండాలని సూచించారు.
- ప్రమాదాలను నివారించే విధంగా నిర్మాణాలు ఉండేలా చూడాలని, బయో-డీజిల్, మిథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించే టెక్నాలజీని వాడుకలో తేవాలని కోరారు.
- ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థుల సేవలను  రహదారుల మరియు ఇతర మౌలిక వసతుల నిర్మాణంలో ఉపయోగించుకోవాలని సూచించారు.
- గోదావరి నదిపై సిరోంచ వద్ద ఇటీవల నిర్మించిన వంతెన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కే. చంద్ర శేఖర రావు గారిని ఆహ్వానిస్తామని తెలిపారు.
- రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృధికి షుమారు రూ.8000/- కోట్ల ప్రాజెక్టులను మంజూరు చేస్తున్నట్లు వేదికపైనుండే ప్రకటించారు కేంద్ర మంత్రి శ్రీ గడ్కారి.

| Sl. No | Name of Project | Distance in KMs. | Amount in Rs. Cr. |
|---|---|---|---|
| 1 | Jagityal - Karimnagar - Warangal section of NH 563 | 130 | 2500 |
| 2 | Suryapet - Khammam section of new NH | 60 | 1000 |
| 3 | Sangareddi - Nanded - Akola section of NH 161 | 140 | 2300 |
| 4 | Mancherial - Chandrapur section of new NH | 90 | 1500 |
| 5 | Kodad - Khammam section of NH 365 A including bypass | 40 | 700 |
| | **TOTAL** | **460** | **8000** |

ఈ సందర్భంగా రాష్ట్రానికి NHAI క్రింద కేంద్ర మంత్రి ప్రకటించిన రూ. 8000 /- కోట్ల అనుమతులకు రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రానికి NH ప్రాజెక్టుల కింద మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా వేదిక పై లేఖ ఇచ్చారు.

ఆ లేఖలోని వివరాలు:

| **Sl. No** | **Name of Project** | **Amount in Rs. Cr.** |
|---|---|---|
| 1 | Elevated corridor from Uppal to Ghatkesar on NH 163 | 1240 |
| 2 | Elevated corridor from Balanagar to ORR New NH on Narsapur – Medak Highway (new NH) | 1510 |
| 3 | Six Laning of Aramgarh - Shamshabad Section on NH 44 | 288 |
| 4 | Improvements to Metpally – Luxettipet section of NH 63 | 300 |
| 5 | Construction of Amberpet Flyover on NH 163 | 300 |
| 6 | Improvements to Khammam – Kuravi section of NH 365A | 375 |
| 7 | Improvements to Nizampet - Narayankhed - Bidar section NH 50 | 500 |
| | **TOTAL** | **4513** |

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు